# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | గురువారం, 13 - జూన్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 330 | పేజీలు 07 | వెల : 6/-




## బడి గంట మోగింది

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రవ్యాప్తంగా బుధవారం బడిగంట మోగింది. మంగళవారంతో వేసవి సెలవులు ముగియడంతో 48 రోజుల తరువాత పాఠశాలలు తిరిగి తెరుచుకున్నాయి. సుమారు రెండు నెలల పాటు బోసిపోయిన స్కూల్స్ విద్యార్థుల రాకతో ఒక్కసారిగా కళకళలాడా యి. ఉపాధ్యాయులు, విద్యార్థులు తిరిగి వచ్చినందున పాఠశాల్లో సందడి వాతావరణం నెలకొంది. కొత్త ఆశలతో రానున్న విద్యార్థుల కోసం ప్రభుత్వం ఈ ఏడాది నుంచి కొన్ని నూతన కార్యక్రమాలను అమలు చేస్తోంది. సర్కారు బడుల్లో కొత్త తరగతిని ప్రారంభించేందుకు వస్తున్న విద్యార్థుల కోసం ఈ ఏడాది పలు నూతన కార్యక్రమాలను అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధం చేసింది. గతేడాది పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు ఆలస్యం కావడంతో.. ఈ ఏడాది ప్రభుత్వం జాగ్రత్తగా వ్యవహరించింది. పాఠశాలలు ప్రారంభించిన రోజునే విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలను విద్యాశాఖ పంపిణీ చేసింది. తొలిరోజు పలు ప్రభుత్వ పాఠశాలల్లో మంత్రులు, ఎంఎల్ఎలు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందజేశారు. స్కూళ్ళు పునః ప్రారంభమవుతున్న సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంఎల్ఎ రాజాసింగ్ బుధవారం అబిడ్స్‌లోని ప్రభుత్వ అలియా స్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను మంత్రి సన్మానించారు. పాఠశాలలు పునఃప్రారంభం సందర్భంగా మంత్రి విద్యార్థులకు పుస్తకాలు,యూనిఫాం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, గన్ ఫౌండ్రి కార్పొరేటర్ సురేఖ ఓం ప్రకాష్,డిఇఓ రోహిణి ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు. అలాగే సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో మంత్రి సి.దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలలను స్థానిక మంత్రులు, ఎంఎల్ఎలు సందర్శించారు. మారుతున్న పరిస్థితులకు, అవసరాలకు అనుగుణంగా సిలబస్ మార్చే విషయమై ప్రభుత్వం విద్యా కమిషన్ నిర్ణయం ఏర్పాటు చేస్తుందని ఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే.

# చంద్రబాబు అనే నేను..

- ఏపీ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం
- 24 మంది మంత్రులతో క్యాబినెట్.. 17 మంది కొత్తవారు
- ప్రధాని మోడీ, కేంద్ర మంత్రుల రాక
- భారీగా హాజరైన జనం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఎన్డీయే ప్రభుత్వం కొలువుదీరింది. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఆయనతోపాటు జనసేన అధినేత పవన్‌కల్యాణ్, టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మరో 24 మంది చేత గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేయించారు. దేశ ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, జేపీ నడ్డా, నితిన్‌గడ్కరీ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు మాజీ ప్రధానన్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, సినీ ప్రముఖులు చిరంజీవి, రజనికాంత్ దంపతులు, రాంచరణ్ తదితరులు హాజరయ్యారు. ప్రధాని మోడీకి చంద్రబాబు స్వాగతం పలికారు. విజయవాడ విమానాశ్రయం ఎదురుగా ఉన్న కేసరపల్లిలో ప్రమాణస్వీకారోత్సవం జరిగింది.

### 17 మంది కొత్తవారికి చోటు

మంత్రివర్గ కూర్పులో భాగంగా టీడీపీ నుంచి 20 మంది, జనసేన నుంచి ముగ్గురు, బీజేపీ నుంచి ఒకరిని మంత్రివర్గంలోకి తీసుకున్నారు. సీనియర్లు, యువత మధ్య సమతూకం పాటిస్తూ మంత్రివర్గాన్ని రూపొందించినట్టు టీడీపీ నేతలు చెప్పారు. ఇందులో 17 మంది కొత్తవారే కావడం గమనార్హం. ముగ్గురు మహిళలకు చోటు లభించింది. బీసీలు ఎనిమిది మంది, ఎస్సీలు ఇద్దరు, ఎస్టీ ఒకరు, నలుగురు కాపు, ఐదుగురు కమ్మ, ముగ్గురు రెడ్లకు మంత్రివర్గంలో అవకాశమిచ్చారు. జనసేన నుంచి పవన్ కల్యాణ్‌తోపాటు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్‌కు క్యాబినెట్‌లో చోటు దక్కింది. బీజేపీ నుంచి సత్యకుమార్‌యాదవ్‌కు మంత్రి పదవి వచ్చింది.

మిగతా 7లో..




### ప్రమాణం చేసింది వీరే..

1. నారా చంద్రబాబునాయుడు..టీడీపీ ముఖ్యమంత్రి
2. పవన్ కల్యాణ్..జనసేన..మంత్రి
3. నారా లోకేష్– టీడీపీ
4. కె.అచ్చెన్నాయుడు..టీడీపీ
5. కొల్లు రవీంద్ర – టీడీపీ
6. నాదెండ్ల మనోహర్..జనసేన
7. పి.నారాయణ – టీడీపీ
8. వంగలపూడి అనిత – టీడీపీ
9. సత్యకుమార్ యాదవ్..బీజేపీ
10. నిమ్మల రామానాయుడు..టీడీపీ
11. ఎన్ఎండీ ఫరూక్..టీడీపీ
12. ఆనం రాంనారాయణ్‌రెడ్డి..టీడీపీ
13. పయ్యావుల కేశవ్..టీడీపీ
14 అనగాని సత్యప్రసాద్..టీడీపీ
15. కొలుసు పార్ధసారథి–టీడీపీ
16. డోలా బాల వీరాంజనేయస్వామి..టీడీపీ
17. గొట్టిపాటి రవి..టీడీపీ
18. కందుల దుర్గేష్..జనసేన
19. గుమ్మడి సంధ్యారాణి..టీడీపీ
20. బీసీ జనార్ధన్‌రెడ్డి..టీడీపీ
21. టీజీ భరత్ – టీడీపీ
22. ఎస్.సవిత – టీడీపీ
23. వాసంశెట్టి సుభాష్..టీడీపీ
24. కొండపల్లి శ్రీనివాస్..టీడీపీ
25. మందిపల్లి రాంప్రసాద్‌రెడ్డి..టీడీపీ

# బాలల భవిష్యత్తే.. రాష్ట్ర భవిష్యత్తు



### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

### రాష్ట్రవ్యాప్తంగా ఆట్టహాసంగా ప్రారంభమైన ప్రభుత్వ బడులు

### విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలు అందజేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మొట్ట మొదటి సారిగా ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజే పిల్లలకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేసిన ఘనత తమ ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు బుధవారం పున: ప్రారంభమయ్యాయి. ఆమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో మరమ్మత్తులు నిర్వహించారు. వాటిని దాదాపు పూర్తిచేసి పాఠశాలలకు కొత్త రంగులతో, తోరణాలతో ఉపాధ్యాయులు విద్యార్థులను ఆహ్వానించారు. ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం కాన్పమేడిగూడ రోడ్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత, మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులపై పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. కరీంనగర్ జిల్లాలోని గంగాధర మండలం ఒద్యారం జెడ్పీహెచ్ పాఠశాల ఆవరణను మామిడి, అరటి, కొబ్బరి తోరణాలతో అలంకరించి విద్యార్థులను ఆహ్వానించారు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లోని పాఠశాలల్లో జరిగిన బడిబాట కార్యక్రమాల్లో మంత్రులు,

మిగతా 7లో..

# రుణమాఫీపై కసరత్తు

### వారంలో క్యాబినెట్.. ఆ తర్వాతే మార్గదర్శకాలు..

### పీఎం కిసాన్ సమ్మాన్ నిధిపై రాష్ట్ర సర్కార్ అధ్యయనం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రైతు రుణమాఫీపై మార్గదర్శకాలు రూపొందించేందుకు వీలుగా వారం రోజుల్లో క్యాబినెట్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్నికల ముందిచ్చిన హామీ మేరకు ఆగస్ట్ 15 లోగా రైతులను రుణ విముక్తులను చేసేందుకు సర్కార్ పట్టుదలగా ఉంది. తదనుగుణంగా నిధుల సమీకరణ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల వ్యవసాయ, ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించిన సంగతి విదితమే. రుణమాఫీ అమలు కోసం నిధుల సమీకరణకు ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలు, అందుబాటులో ఉన్న వనరులన్నింటినీ ప్రభుత్వం పరిశీలిస్తోంది.. ఈ క్రమంలో అధికారులు తదుపరి చర్యలు మొదలు పెట్టారు. ఎన్ని అవాంతరాలెదురైనా రైతులకిచ్చిన రుణమాఫీ హామీని తూ:చా తప్పకుండా అమలు చేయాలనే పట్టుదలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తదుపరి చర్యలకు శ్రీకారం చుట్టారు. ఆందులో భాగంగా ఇప్పటికే అధికారులు బ్యాంకులతో ఓ దఫా చర్చలు జరిపారు. ఏ తేదీని కటాఫ్‌గా తీసుకోవాలి? ఎంత మంది రైతులు రూ.2లక్షల రుణానికి అర్హులౌతారు?. అర్హులైన రైతులందరికీ లబ్ధి చేకూరేలా విధివిధానాలు ఎలా ఉండాలనే అంశంపై వారు కసరత్తు మొదలు పెట్టారు. గతంలో జరిగిన రుణమాఫీ అమలు తీరును పరిశీలించటంతో పాటు అవసరమైతే ఇతర రాష్ట్రాల్లో రుణమాఫీ పథకాలు, వాటి అమలుకు అనుసరించిన పద్ధతిని సంబంధిత శాఖల అధికారులు అధ్యయనం చేస్తున్నారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు, వాటి ప్రయోజనాలు, అనుసరిస్తున్న విధివిధానాలు, నిర్దేశించిన అర్హతలను కూడా పరిశీలిస్తున్నారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం కిసాన్) పథకంలో భాగంగా దేశంలో అర్హులైన రైతులందరికీ కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది రూ.6 వేలు ఆర్థిక సాయం అందిస్తోంది. రూ.2 వేల చొప్పున మూడు విడతల్లో అర్హులైన రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మేయర్లు, జడ్పీ ఛైర్మెన్లు,



రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, రూ.10 వేలకు మించి పెన్షన్ అందుకునే రిటైర్డ్ ఉద్యోగులు, ఐటీ పన్ను చెల్లించేవారు, డాక్టర్లు, ఇంజనీర్లు, సీఏ, ఆర్కిటెక్ట్ లాంటి ప్రొపెషనల్స్ ను ఈ పథకం నుంచి కేంద్రం మినహాయించింది. పీఎం కిసాన్ పథకానికి కేంద్రం అనుసరించిన మార్గదర్శకాలతో అసలైన రైతులకు లబ్ధి చేకూరిందనే చర్చ కొనసాగుతోంది.. వాటన్నింటిని పరిగణంలోకి తీసుకుని మార్గదర్శకాలు రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది.

### ఏక కాలంలో రుణమాఫీ

గతంలో లాగా విడతల వారీగా కాకుండా ఏక కాలంలో రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం యోచిస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. లక్ష రుణ మాఫీని ఏక కాలంలో చేస్తామని చెప్పి ఏకంగా ఐదేండ్ల పాటు సాగదీసింది. తొలి ఏడాది రూ.25 వేల వరకు, రెండో ఏడాది రూ.50 వేల వరకు, నాలుగో ఏడాది రూ.75 వేల వరకు, ఎన్నికల ముందు రూ.99,999 వరకు నాలుగు విడతలుగా రుణమాఫీని పూర్తి చేసింది. రాష్ట్రంలో మొత్తం 40.66 లక్షల మంది రైతులకు రూ. 25,916 కోట్లు మాఫీ చేయాల్సి ఉండగా..

మిగతా 7లో..





# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతాం..

## విద్యార్థులకు యూనిఫామ్‌లు, బుక్స్ పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



విద్య, వైద్య రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం బోధన్ పట్టణం రాకాసిపేట్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి బడిబాట కార్యక్రమం ప్రారంభించారు. విద్యార్థిని విద్యార్థులకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధనను అందించడంతో పాటు మౌలిక సదుపాయాలను మెరుగుపర్చేందుకు కృషి చేస్తోందని తెలిపారు. విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించే విధంగా తల్లి దండ్రులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని విద్యార్థులకు సూచించారు. పాఠశాలల మరమ్మత్తులకు నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు లకు పుష్ప గుచ్చాలను అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉన్న టాయిలెట్లు, పాఠశాల గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి దుర్గాప్రసాద్, ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్, ఏసీపీ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, మండల విద్యాధికారి నాగ్ నాథ్, ఎంపీడీవో వెంకటేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తగిలి ఆవు మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండలంలోని మంగల్ పహాడ్ విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో విద్యుత్ షాక్ తగిలి బుధవారం ఆవు మృతి చెందింది. విద్యుత్ సబ్ స్టేషన్ పక్కన గల పంటపొలానికి వేసిన ఇనుప కంచెకు విద్యుత్ ప్రవాహం జరగడంతో మేత మేయడానికి అక్కడికి వచ్చిన ఆవుకు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే ఆవు మృతి చెందింది. వివరాలు ఇలా ఉన్నాయి... ఎడపల్లి గ్రామానికి చెందిన కుర్మ ఐలయ్యకు చెందిన ఆవు మంగల్ పహాడ్ విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణ ప్రక్కన పంట పొలంలో మేత మేస్తుండగా ఇదే గ్రామానికి చెందిన ఓ రైతు తన పంటపొలానికి వున్న బోరు మోటారుకు వున్న ప్యానెల్ బోర్డుకు కంచె వెంట విద్యుత్ వైర్లు వేసి కనెక్షన్ ఇచ్చారు. ఈ వైర్లకు వున్న జాయింట్ల వద్ద నుండి ఇనుప కంచెకు విద్యుత్ ప్రసారం జరిగింది. మేత మేస్తున్న ఆవు కంచెను తాకడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు బాధిత రైతు కుర్మా మల్లయ్య తెలిపారు. ఈ విషయం విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించినా ఘటన స్థలానికి విద్యుత్ అధికారులు, సిబ్బంది ఎవరు కూడా రాలేదని వాపోయాడు. విద్యుత్ షాక్ తగిలి చనిపోయిన ఆవుకు నష్టపరిహారం చెల్లించాలని, అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఆవు చనిపోయిందని బాధితుడు కుర్మ మల్లయ్య పేర్కొన్నారు. ఆవు విలువ సుమారు 50వేల రూపాయల వరకు ఉంటుందని, అధికారులు తనకు న్యాయం చేయాలని బాధితుడు కోరారు. అనంతరం ఈ విషయమై ఎడపల్లి పోలీస్ లకు పిర్యాదు చేశారు.

## జనసేన నాయకుల విజయోత్సవ సంబరాలు...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ నియోజకవర్గంలో జనసేన నాయకులు విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించడంతో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం పట్టణంలోని గంజ్ రోడ్‌లో గల తెలంగాణ తల్లి విగ్రహానికి జనసేన నాయకులు పూల మాలలు వేసి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం టపాసులు పేల్చి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బోధన్ జనసేన పార్టీ అధ్యక్షులు, ఇంచార్జ్ పవన్ శివ, ఉపాధ్యక్షులు రమేష్ దాస్, ప్రధాన కార్యదర్శి, సోషల్ మీడియా కన్వీనర్ షేక్ మొహమ్మద్, కార్యదర్శి గబ్బర్ సింగ్, హన్మాండ్లు, విభాగాల అధ్యక్షులు, జనసైనికులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి కూలిన ఇండ్లు.. తప్పిన ప్రాణాపాయం...



టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి రెండు ఇల్లు నేల కులాయి. గ్రామానికి చెందిన ఒడ్డెడి లింగం, ఒడ్డెడి శ్రీనివాస్ అనే వ్యక్తులకు చెందిన రెండు ఇళ్ళు వర్షానికి తడిసి కూలిపోయాయి. ఇండ్లు కూలిన సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెద్ద ప్రాణ ప్రమాదం తప్పిందని బాధితులు తెలిపారు. ఇల్లు ధ్వంసమైన విషయం బుదవారం ఆర్ ఐ వినోద్ కు పిర్యాదు చేశారు. గ్రామంలో ఎవరైనా తమ ఇండ్లు శిథిలావస్థలో ఉంటే వెంటనే గ్రామ పంచాయతీకి లేదా అధికారులకు సమాచారం ఇస్తే వారు వెంటనే తాత్కాలిక నివాసం ఏర్పాటు చేస్తారని అధికారులు అన్నారు. కురుస్తున్న వర్షాలకు మట్టి ఇండ్లు కూలే ప్రమాదం ఉన్నందున ప్రజలు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఉండడానికి ఇల్లు లేక తినడానికి తిండి లేక సహాయం చేసేవారు లేక ఇబ్బందులు పడుతున్నామని ఎవరైనా ముందుకు వచ్చి తమకు సహాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు.

## నీట్ పరీక్ష లీకేజీ పై సమగ్ర విచారణ జరిపించాలి

### కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయక ముందే పేపర్ లీకేజీలా...?

### లీకేజ్ బాధితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలి

### ఏఐఎస్ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు రఘురాం నాయక్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు రఘురాం నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రఘురాం నాయక్ మాట్లాడుతూ మే 5న పరీక్షను నిర్వహించడం జరిగిందని, దాదాపు దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారని, ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. వారి అనుమానాలకు సజీవ సాక్ష్యం ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం, మరల వారి పరీక్ష కేంద్రం ఒకటే కావడం వలన వారి అనుమానాలకు బలాన్నిస్తుందన్నారు. కావున తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. అదేవిధంగా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలనీ దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వానికి చెప్పిన కూడా వారి మాటని పెడచెవిన పెట్టి, నిర్లక్ష్యం చేయడం ద్వారా వేలాది మంది ప్రతిభగల విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై, పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలన్నారు. లీకేజ్ బాధితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా సమితి డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అంజలి, జిల్లా సమితి సభ్యులు దినేష్, చోటు నాయకులు శిరీష, సుధాకర్, టోకు, నవిన్, రంజిత్, రాధాకృష్ణ, లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ కేంద్రములో గల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని, మాక్లూర్ మండల ఎంపీపీ మాస్త ప్రభాకర్, ఎంపిడీఓ శ్రీమతి క్రాంతి, ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొన్న ఓ పేపర్లో వచ్చిన సారూ డాక్టర్ ఎప్పుడొస్తారు అనే కథనానికి స్పందించి ఈ తనిఖీచేపట్టారు. అధికారులు సిబ్బందిని ఈ కథనానిపై ప్రశ్నించగా పొంతనకేని సమాధానాలు చెప్పి దాటవేయాలని చూడగా, మరోసారి ఇలాంట సంఘటన జరుగకుండా చూడాలని, లేని యెడల కఠిన చర్యలు యుంటాయని తెలియజేశారు. ఇ కార్యక్రమములో మండల కో ఆప్షన్ మెంబర్ కోక హైమద్. మాక్లూర్ గ్రామ పంచాయతీ సెక్రెట్రి రాకేష్, కారోబార్ శ్రావణ్, పంచాయతీ బిల్ కలెక్టర్ వెంకటేష్ గౌడ్ తదితరులు యున్నారు

## ఫిట్‌నెస్ లేని ప్రైవేట్ విద్యా సంస్థల బస్సులను తనిఖీ చేసి సీజ్ చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలో ఫిట్ నెస్ లేని ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులను తనిఖీ చేసి సీజ్ చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వరరావు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పోషమైన మహేష్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు విద్యాసంస్థల్లో దాదాపు 850 పైగా బస్సులు ఉన్నాయని అయితే వాటిలో చాలావరకు ఫిట్ నెస్ లేనివి ఉన్నాయని అన్నారు. అదేవిధంగా చాలా ప్రైవేట్ విద్యా సంస్థలు కాలం చెల్లిన వాహనాలకు చిన్నచిన్న మరమ్మత్తులు చేయించి వాటినే నడుపుతున్నారని అన్నారు. అలాగే పరిమితికి మించి విద్యార్థులను బస్సులలో ఎక్కించుకోవడం, అనుభవం లేని డ్రైవర్లను తక్కువ జీతానికి విధుల్లోకి తీసుకొని విద్యార్థుల ప్రాణాలతోటి చెలగాటం ఆడుతున్నారని అన్నారు. కాబట్టి జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేటు విద్యాసంస్థల బస్సులను, వ్యానులను తనిఖీలు నిర్వహించి ఫిట్ నేస్ లేని వాటిని సీజ్ చేయవలసిందిగా రవాణా శాఖ అధికారిని కోరారు. సానుకూలంగా స్పందించిన అధికారి తనిఖీలు నిర్వహించి ఫిట్ నెస్ లేని బస్సులను సీజ్ చేస్తామని, పరిమితికి మించి విద్యార్థులు బస్సులో ఎక్కించి నడుపుతే కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఈ పాట తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు గణేష్, నగర కమిటీ సభ్యులు వేణు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## తొలిరోజే పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణి

### జెడ్పి ఛైర్మెన్. ఎండిఓ, ఎంపీపీ

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండలములోని అన్ని ప్రభుత్వపాఠశాలలోని విద్యార్థులకు పాఠశాలలు పునః ప్రారంభమైన తొలిరోజే ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, ఏకరూపదుస్తులు, పంపిణి కార్యక్రమం జరిగింది. . జిల్లాపరిషద్ ఛైర్మెన్ దాదన్నగారి విఠల్ రావు. ఎండిఓ శ్రీమతి క్రాంతి, ఎంపీపీ మాస్తప్రభాకర్, మాక్లూర్ కేంద్రములోగల ఉర్దూమీడియం ఉన్నత పాఠశాలలో, విద్యార్థులకు తెలంగాణా ప్రభుత్వం అందిస్తున్న, పాఠ్యపుస్తకాలను, ఏకరూపదుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భముగా జెడ్పి ఛైర్మెన్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్య,వైద్య రంగాలకు ప్రాముఖ్యత ఇస్తేనే ప్రభుత్వం నిలబడుతుందని అన్నారు. పాఠశాలల చుట్టు వర్షపు నీరు నిల్వ యుండకుండ పరిశరాలు శుభ్రంగా యుంచాలని, మొక్కలు పెంచి పోషించాలని, పాఠశాల సిబ్బందికి సూచించారు. పిల్లలకు అర్థమయ్యేవిధంగా బోధించి 10కి 10 జిపియం సాధించే విధంగా బోధించాలన్నారు. ఎంపీడీఓ శ్రీమతి మాట్లాడుతూ, తెలంగాణా ప్రభుత్వం ప్రతి నెలమొదటి తేదీన, ప్రభుత్వఉద్యోగులకు జీతాలు అందిస్తున్నదని, అలాగే బడిపిల్లలకు పాఠశాలలు పునః ప్రారంభమైన తొలిరోజే పాఠ్యపుస్తకాలు, ఏకరూపాదుస్తులు అందించడము గర్వించదగ్గ విషయమని అన్నారు. ఎంపీపీ మాస్త ప్రభాకర్ మాట్లాడుతూ, తెలంగాణాప్రభుత్వం ఐకేపీ వారికి, విద్యార్థులకు ఏకరూపదుస్తులు, విద్యార్థుల కొలతల ప్రకారం, కుట్టటానికి అప్పజెప్పడం చాల మంచివిషయమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అన్నిరకాల తర్ఫీదు పోంది, హర్హులైనా ఉపాధ్యాయిలచే బోధన యుంటుందని, పిల్లల తలితండ్రులు ప్రభుత్వబడులకు పంపాలని అన్నారు. ప్రభుత్వపాఠశాలలో నాణ్యమని చదువు, నాణ్యమైన మధ్యాహ్నం భోజనం, లభిస్తుందని అన్నారు. ఎంపీటీసి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమైన తొలిరోజే బడిపిల్లకు పుస్తకాలు, దుస్తులు అందించడం ఈ ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమైందని, ప్రభుత్వం బడిపిల్లలకు బడి పునః ప్రారంబమైన తొలిరోజే ఇంతటి మంచి కార్యక్రమం చేపట్టినందుకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. మండల కోప్షన్ మెంబర్ కోక హైమద్ మాట్లాడుతూ, పిల్లలు చదువుకొని అన్ని రంగాలలో ముందుండి అనుకున్నది సాధించాలాని అన్నారు. చదువు తోపాటుక్రీడాల్లో రాణించి గ్రామానికి, తలితండ్రులకు చదువు చెప్పున గురువులకు మంచి పేరుతేవాలని అన్నారు. చదువు యుంటేనే జీవితం అని చదివి లేకుంటే శూన్యని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాలకు అదనపు గదులు కావాలనికోరగా, ఈ విషయమై కలెక్టర్ కు విన్నవించి అదనపుగదులకు అనుమతి లభించేవిధంగా చూస్తామని జెడ్పి ఛైర్మెన్ అన్నారు. కార్యక్రమములో వీరితోపాటు డిఆర్ డిఓ. డిపిఓ నీలిమ. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఐకేపీ ఎపిఎం అనీల్ కుమార్, ఉపాధ్యాయిని, ఊధ్యాయులు, పంచాయతీ సెక్రెటి రాకేష్. తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్దులకు యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలను, అందజేసిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతీ విద్యార్థికి 75 మార్కులకు తగ్గకుండా వచ్చేలా ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఉపాద్యయులను ఆదేశించారు. బుదవారం పాఠశాలలు పున ప్రారంభమైన సందర్భంగా ఆయన ఎడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతీ విద్యర్థి పదికి పది గ్రేడ్ పాయింట్లు సాదించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వం ప్రభుత్వ పాటవాలల్లో మౌళిక వసతులు మెరుగు పర్చడానికి అనేక చర్యలు చేపడుతుందని అన్నారు. వచ్చే ఆగస్టులో తాను తిరిగి పాటశాలను తనిఖీ చేస్తానని తాను వచ్చిన సమయం వరకు జరిగిన సిలబస్ లో నుండి తాను అడిగే ప్రశ్నలకు విద్యార్థులు జవాబులు చెప్పేలా విద్యర్థులకు విద్యాబోధన చేయాలని ఆదేశించారు. ఇంగ్లీష్ మీడియంకు ప్రాన్యత పెరుగుతున్న దృష్ట్యా ప్రభుత్వ పాఠశాలలను పూర్తి ఇంగ్లీష్ మీడియంగా మర్చడానికి తీసుకోవలసిన చర్యలు, సాద్యసాద్యాలను ప్రభుత్వంతో అధికారులతో చర్చస్తానని అన్నారు. ఇందుకోసం టీచర్లకు శిక్షణ ఏర్పట్ల పై కూడా ప్రభుత్వంతో చర్చిస్తానని అన్నారు. ప్రతీ విద్యార్థి నూటికి నూరు మార్కులు సాదించడానికి విద్యలో వెనక బడ్డ వారిని గుర్తించి వారికి ఆరునెలల ముందు నుండే పాఠశాలల్లో ప్రత్యేక తరగతుల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. మండలంలోని పాఠశాలల్లో కొంత మంది పోకిరీలు పాఠశాల ఆవరణలో అసాంగీక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, స్తానికులు ఎమ్మెల్యేకు వివరించగా ఈ అంశం పై పోలీసులు నిత్యం నిఘాపెట్టి ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడ్డ వారిని గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. పోలీసులు ఎవరి పైరవీలకు లొంగకుండా ఇలాంటి విషయాలపై కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్, డిఆర్డిఓ సాయాగౌడ్, జడ్పి వైస్ చైర్ పర్సన్ రజితాయాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్, ఎంఈఓ రామారావు, సింగిల్ విండో చైర్మన్ మల్కారెడ్డి, పాఠశాల ప్రదానోపాద్యాయుడు సాయిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిల్లా రాంమోహన్, యాదవ్, లింగం, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (13-06-24)FF_times of varha main (13-2).qxd 6/13/2024 6:07 AM Page 3



# నిర్వాహకులు లేక మూతపడ్డ అంగన్వాడి కేంద్రం..

- కోర్టు వివాదంతో ఆటకెక్కిన టీచర్ భర్తీ..
- పట్టించుకోని అధికారులు..

ఇబ్బందుల్లో అంగన్వాడీ లబ్ధిదారులు..




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి అంగన్వాడి కేంద్రంలో టీచర్ భర్తీ పంచాయతీ గత తొమ్మిదేళ్లుగా తెగడం లేదు. దీంతో గత నెల రోజులకు పైగా అంగన్ వాడి కేంద్రం మూత పడింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా వున్నాయి. బ్రాహ్మణపల్లి గ్రామంలో గత తోమ్మిదేళ్ల క్రితం ఇక్కడ వున్న అంగన్ వాడి కేంద్రానికి టీచర్ పోస్టు భర్తీ విషయంలో ఇద్దరు అభ్యర్దుల మద్య స్తానికత అంశం పై వివాదం నెలకొంది. ఈ వివాదం కోర్టు కెక్కింది. దీంతో ఐసిడిఎస్ అధికారులు టీచర్ పోస్టు భర్తీని నిలిపి వేశారు. అప్పటి నుండి ఇప్పటి దాక కోర్ట లో వేసిన కేసు తెగలేదు. దీంతో ఈ గ్రామంలో మరో అంగన్ వాడి టీచర్ నియామకం చేపట్టలేదు. గత తొమ్మిది ఏళ్లుగా ఈ గ్రామంలోని అంగన్ వాడి కేంద్రాన్ని ఇంచార్జ్ టీచర్లతో నెట్టకొచ్చారు. ప్రస్తుతం ఈ అంగన్వాడి కేంద్రానికి ఇతర అంగన్వాడి టీచర్లు ఏవరూ ఇంచార్జ్ లుగా వుండడానికి ముందుకు రావడంలేదు. తొమ్మదేళ్లలో మూడు గ్రామాలకు చెందిన అంగన్వాడి టీచర్లు ఇంచార్జ్ లుగా వ్యవహరించారు. నేడు వారు ఇంచర్జ్ గా కొనసాగలేమని తేల్చి చెప్పడంతో కొంత కాలం ఆయాతో కేంద్రాన్ని నడిపించారు. ఆయాను ఏఆర్పి క్యాంప్ కేంద్రానికి బదిలీ చేయడంతో ఈ కేంద్రం నిర్వహణ చూసే వారు లేక గత నెల రోజులకు పైగా అంగన్వాడి కేంద్రాన్ని మూసి వేశారు. అంగన్వాడి కేంద్రం మూసి వేతపై గ్రామస్తులు మండిపడుతున్నారు. కేంద్రం మూసి వేతతో గ్రామంలో ని 03నుండి 5ఏళ్ల లోపు పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు పౌస్తికాహారం అందడంలేదు. టీచర్ పోస్టు అంశం కోర్టులో వుంటే అంగన్వాడి కేంద్రం మూసి వేయడమేంటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

## ఐసిడిఎస్ సూపర్ వైజర్ వివరణ..

బ్రాహ్మణపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రం మూత పడ్డ అంశం పై ఐసిడిఎస్ మండల సూపర్ వైజర్ విజయ లక్ష్మిని ప్రశ్నించగా ఈ గ్రామంలోని అంగన్వాడి కేంద్రం టీచర్ నియామకం అంశం కోర్టులో వుందని ఇప్పటిదాక పలువురు టీచర్లు ఇంచార్జలుగా కొనసాగగా కేంద్రాన్ని కొనసాగించా మని, ప్రస్తుతం టీచర్లు ఎవరూ ఇంచార్జ్ లుగా కొనసాగడానికి ముందుకు రావడంలేదని తెలిపారు.దీంతో కేంద్రం నిర్వహణ, ఆన్లైన్ అంశాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అందుకే గత నెల రోజులుగా అంగన్వాడి కేంద్రాన్ని మూసి వేసినట్టు తెలిపారు. తొమ్మిదేళ్లుగా టీచర్ లేకుండా ఇంచర్జ్ టీచర్లతో సెంటర్ కొనసాగించామని అన్నారు.

# అన్ని ప్రభుత్వ పాఠశాలల మౌలిక సదుపాయాలకు కృషి చేస్తా

పుస్తకాలు యూనిఫాం పంపిణీ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా అర్సపల్లి ప్రభుత్వ హై స్కూల్ లో పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ పంపిణీ కార్యక్రమానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అర్బన్ నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో కనీస మౌలికసౌకర్యాల ఏర్పాటుకు కృషి చేస్తానని, కేంద్ర ప్రభుత్వం బిజెపి కూడా దేశంలో పేద విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించాలనే సంకల్పంతో పని చేస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల నుండి సరిపడ నిధులు తీసుకొచ్చి అర్బన్ లో ప్రభుత్వ పాఠశాలల పైన ప్రతేక దృష్టి పెట్టి ప్రైవేట్ స్కూల్లకు ధీటుగా తయారు చేసేవిదంగా కృషి చేస్తానని అన్నారు. స్కూల్ టీచర్స్, సిబ్బంది ప్రభుత్వ పాఠశాలలో బడి పిల్లల సంఖ్య పెరిగే విదంగా, దానికి ప్రభుత్వ పాఠశా లలలో వంద శాతం రిజల్ట్స్ వచ్చేలా కృషి చేయాలనీ ఆదేశించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు ఉన్నతమైన లక్ష్య సాధన ఉన్నప్పుడే ఉన్నతమైన శిఖరాలను అవరోదించగలమని, దేశ భవిష్యత్ నేటి బాలల పైన ఆధారపడి ఉందని, చదువు ఒక్కటే సమాజంలో ఆర్థిక, సామజిక అసమానతలను దూరం చేస్తుందని అన్నారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాదు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దండు నీతు కిరణ్, 15 డివిజన్ కార్పొరేటర్ లావణ్య నవీన్, మండల విద్యాధికారి రామారావు, పాఠశాల ప్రధానఉపాధ్యాయులు వెంకట నారాయణ గౌడ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మి నారాయణ, నాయకులు ప్రభాకర్, బట్టికిరి ఆనంద్, పవన్ ముందడ, కార్తీక్ పల్నాటి, మున్నా గౌడ్,15వ డివిజన్ అధ్యక్షుడు కోవా రమేష్, ముచ్కూర్ నవీన్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలను అతిక్రమిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తున్న ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పోషమైన మహేష్ మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న తరుణంలో ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థలు ధనార్జనే ధ్యేయంగా ప్రభుత్వ నిబంధనలు తుంగలోకి తొక్కి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. అలాగే ప్రభుత్వ నిబంధనల ప్రకారం జీవో నెంబర్ 42/2010 ప్రకారం డొనేషన్లు గాని క్యాపిటేషన్ ఫీజులు గాని తీసుకోకూడదు కానీ నిజామాబాద్ నగరంలో ఉన్న కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయి. అలాగే నిజాంబాద్ నగరంలో ఉన్న పలు పాఠశాలల్లో లాంటి పాఠశాలలో యూనిఫార్మ్, నోట్ బుక్స్ తాము చెప్పిన చోటనే కొనాలని విద్యార్థుల తల్లిదండ్రులకు నిబంధన పెట్టి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. అలాగే ఇంటిగ్రల్ ఫౌండేషన్ స్కూల్ ఐదో తరగతి విద్యార్థికి ఆరువేల రిజిస్ట్రేషన్ ఫీజు వసూలు చేస్తున్న పట్టించుకునే నాధుడే లేడని అన్నారు. అదేవిధంగా విద్యాశాఖ అధికారులు ఇట్టి ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడిని అరికట్టడంలో వైఫల్యం చెందారని అన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి వెంటనే ప్రైవేటు విద్యాసంస్థల్లో తనిఖీలు




నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీఈఓ ను కలిసిన వారిలో నగర అధ్యక్షుడు గణేష్, నగర ఉపాధ్యక్షుడు శివ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వైఖరి మార్చుకోకుంటే పోరాటాలను ఉధృతం చేస్తాం

సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ తన వైఖరిని మార్చుకొని పక్షంలో పోరాటాలు ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ హెచ్చరించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ కు ఐసిడిఎస్ పిడి వైఖరి పైన ఫిర్యాదు చేశారు. అనంతరం నూర్జహాన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ బాబు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలోని అంగన్వాడి ఉద్యోగులు అత్యధిక భాగం సిఐటియు సంఘంతో ఉన్నందున ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రశ్నిస్తున్నందున సిఐటియు యూనియన్ పై కక్షతో ఉద్యోగులను యూనియన్ మారాలని, పోరాటాలు చేయకూడదని ఒత్తిడి చేస్తున్నార న్నారు. ఇది పూర్తిగా ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉందన్నారు. మరొక సంఘానికి వత్తాసు పలుకుతూ.. కక్షపూరితంగా కావాలని సిఐటియు నాయకుల కేంద్రాలను మాత్రమే తనిఖీల పేరుతో మానసికంగా ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. ఈ వైఖరి మారాలని కోరుతున్నామని, అదేవిధంగా ఉంటే ఆమె వైఖరికి వ్యతిరేకంగా పోరాటాలను చేస్తామని, సిఐటియు ను విడి బయటకు వచ్చి ఇతర సంఘాలలో చేరాలని ఒత్తిడి చేయడం, నాయకుల పై కక్షపూరితంగా తనిఖీల పేరుతో మానసికంగా ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. సమస్యలపై దృష్టి పెట్టాలని అదేవిధంగా 10 నెలల నుంచి అంగన్వాడి



సెంటర్ అద్దెలు కూరగాయల బిల్లులు, టీ ఏ లు రాలేదని, వివిధ కార్యక్రమాల నిర్వహణకు అయ్యే ఖర్చులు ఇవ్వడం లేదని, దీనికి తోడు ఐసిడిఎస్ కు సంబంధం లేని అప్పగించటంతో సెంటర్ నిర్వాహణ కుంటు పడుతుందని ఆరోపించారు. కావున ఐసిడిఎస్ కు సంబంధం లేని పనులు అప్పగించకూడదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దేవా గంగు, పి. స్వర్ణ, చంద్రకళ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్య రంగాలకు పెద్దపీట

రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

ఖమ్మం రూరల్ మండల రామన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య జయశంకర్ బడిబాట పాఠశాల పునః ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేసిందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నమ న్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా విద్యను అందించడంతో పాటు పుస్తకాలు, యూనిఫామ్ అందిస్తున్నామన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాల నాది అనే భావనతో ప్రతి ఒక్కరూ భావించి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని వెల్లడించారు.



విద్యతోనే భవిష్యత్తు ముడిపడి ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల కు పుస్తకాలను, యూనిఫామ్ ను మంత్రి అందించారు. పిల్లలకు అన్నిటికంటే ముఖ్యమైనది చదువేనని అన్నారు. అన్ని సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రైవేటు విద్యాసంస్థల కంటే మెరుగైన విద్యను అందిస్తుందన్నారు. పిల్లలను పనులకు పంపకుండా బడికి పంపించాల న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు బాలసాని లక్ష్మి నారాయణ, డిఆర్డిఓ సన్యాసయ్య, ఆర్డిఓ గణేష్, ప్రత్యేక అధికారి కె. శ్రీరామ్, ఎంఇఓ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, అధికారులు, స్థానిక ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రులలో మొక్కు బడి తనిఖీలా..?

ఐఎంఏ నివేదికను యధావిధిగా ప్రభుత్వానికి పంపడం వెనకాల మర్మం ఏమిటి..?

సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్

పి ఎం పి, ఆర్ ఎం పి లకు ఆస్పత్రులకు మధ్య అవగాహన ఏమిటి..?

ప్రవేట్ దవాఖాన్లపై జిల్లా వైద్యాధికారుల మౌనం ఎందుకు..?

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రవేట్ హాస్పిటల్లో జరుగుతున్న బాగోత్తాన్ని బయటపెట్టాలని సి ఐ టీ యూ ఆధ్వర్యంలో డిఎంహెచ్ఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల్లో తనిఖీల కోసం ఏర్పాటుచేసిన వైద్యశాఖ బృందాలు ఓవైపు జిల్లా అంతటా జల్లెడ పట్టాయన్నారు. కానీ నిజామాబాద్ నగరంలో మాత్రం ఇప్పటివరకు ఏ ఒక్క ఆసుపత్రిలో తనిఖీలు చేయడం లేదని, ఐఎంఏ ఇచ్చిన నివేదికను ప్రభుత్వానికి పంపాలని అధికారులే నిర్ణయిస్తున్నారన్నారు. ప్రాక్టీస్ చేసే డాక్టర్లే ఇన్స్పెక్షన్ ఫారం నింపిస్తే వాస్తవాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నిం చారు. ఎన్ని ఆస్పత్రులు ఎవరి పేరు మీద రిజిస్టర్ అయినాయి, మరి ఇప్పుడు ఆస్పత్రులను నడుపుతున్నది ఎవరు, ఆసుపత్రులలో డాక్టర్లు కావచ్చు, స్టాప్ కావచ్చు ఎంతమంది క్వాలిఫైడ్ వాళ్ళు ఉన్నారని సందేహం వ్యక్తం చేశారు. ల్యాబులలో వారు వ్యాధినిర్ధారణ పరీక్షలకు ఎంత రుసుము ఉండాలి, ఎంత తీసుకుంటున్నారు, పిఎంపి అండ్ ఆర్ఎంపి లకు ఆసుపత్రులకు మధ్య అవగాహన ఏంటి, పర్సంటేజీల బాగోతాన్ని చూస్తున్నారా... మీ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఎంతమంది ప్రాక్టీస్ చేస్తున్నారు, వారిపై చర్యలేంటి, ప్రతి ఆసుపత్రి రిజిస్ట్రేషన్ కు



మీ కార్యాలయం నుంచి డబ్బులు వసూలు చేసేవారేంత, ఇప్పుడు ఆ వివరాలు తెలుపగలరా అని నిలదీశారు. అంతేకాకుండా ఓకే ఆస్పత్రి పైన ఎన్ని రిజిస్ట్రేషన్లు ఉండవచ్చు, అసలు మన జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రులతో సమావేశాలు ఏర్పాటు చేయాలి, ఎన్ని చేశారు, ప్రైవేటు ఆస్పత్రులలో సిజేరియన్ జరగడానికి బాధ్యత ఎవరిది, మీ ఇన్స్పెక్షన్ లో ఎన్ని ఆసుపత్రులు మీరు పెట్టిన నియమ నిబంధనలకు గుణంగా ఎన్నిఉన్నాయి, లేని వాటిపై మీ చర్యలు ఏంటి, లింగ నిర్ధారణ పరీక్షలపై మీ కఠిన వైఖరులు ఏంటి, బాధ్యతారహితంగా వ్యవహరిస్తు న్న ప్రైవేటు ఆసుపత్రులలో సిబ్బందిపై ఫిర్యాదు చేస్తే చర్యలు ఎవరు తీసుకుంటారు, ప్రతి ఆసుపత్రికి మీరు రిజిస్ట్రేషన్ చేస్తే మీరు ఎంక్వయిరీ కి వచ్చినప్పుడు ఈ లోట్లు కనిపించలేదా, లేదా కనిపించినా డబ్బులకు కక్కుర్తి పడి రిజిస్ట్రేషన్ చేపిస్తున్నారా, ఈ లోపాయికారి ఒప్పందానికి బాధ్యులు ఎవరు, ఇంకా సరిపోద్దా ఈ సమస్యలను పరిష్కరించే విధంగా వేసిన కమిటీని మార్చి ఇతర అధికారులతో కొత్త కమిటీ వేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమస్యలను పరిష్కారం చేయకుంటే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈవీఎల్ నారాయణ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కటారి రాములు, సిఐటియు జిల్లా నాయకులు విమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే రోజుల్లో తెలంగాణలో టిడిపికి బంగారు భవిష్యత్తు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలుగుదేశం పార్టీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఠాకూర్ మణిరామ్ సింగ్ తెలిపా రు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో టిడిపి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వ హించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు మిఠాయి లు పంచి పెట్టి, వేడుకలు నిర్వహించారు. అనంతరం మణిరాం సింగ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ప్రమాణ స్వీకారం చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు నాయుడు అపూర్వ చాణక్యుడని, భవిష్యత్తు రూపకర్త అని,



భావితరాలకు బంగారు బాటలు వేయగల సమర్థుడైన నాయకుడని, అభివృద్ధిని ఆకాంక్షించే, ఆస్వాదించే రోల్ మోడల్ అని, ప్రపంచ నాయకులలో ఒక్కడిగా నిలిచిన మహానేత చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనకు తెలంగాణ తెలుగుదేశం తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొల్లు మల్లయ్య, సిహెచ్ రమేష్, ఎండి హసన్, అల్వాల కుమార్, జె కర్ణాకర్, కాసర్ల వెంకటేష్, మేకల నర్సింగ్, ఏ సరోజ, అరుణ, సొంతం యాదగిరి, డి రాములు, ఆర్ గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక



# మధిర నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా

## కొదుమూరు వందనం లిఫ్ట్ ఇరిగేషన్ కు 25 కోట్లు మంజూరు : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని

ప్రతినిమిషాన్ని సద్వినియోగం చేసుకుని మధిర నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. బుధవారం మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం వందనం గ్రామంలో నాలుగు కోట్ల రూపాయలతో వందనం–పుట్టకోట గ్రామాల మధ్యన బీటీ రోడ్డు నిర్మాణానికి వందనం గ్రామం వద్ద శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. చింతకాని మండలం రైతుల సాగునీటి సమస్యను పరిష్కరించడానికి 25 కోట్ల రూపాయలతో కోధుమూరు– వందనం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును మంజూరు చేసినట్లు తెలిపారు. ఎన్ఎస్పిఎల్ నీళ్ల ద్వారా రైతుల పొలాల్లో ఈ ప్రాజెక్టు ద్వారా కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుందని వెల్లడించారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు త్వరలోనే టెండర్లు పిలువనున్నట్లు వెల్లడించారు. ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని చెప్పారు. వారంలో రెండు రోజులు మదిర నియోజకవర్గంలో పర్యటన చేసి అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తామని చెప్పారు. మిగతా ఐదు రోజులు మధిర శాసనసభ్యుడిగా డిప్యూటీ సీఎం గా రాష్ట్ర పాలనలో భాగస్వామ్యం అవుతూ మిగత జిల్లాల్లో పర్యటిస్తూ రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో భాగస్వామిని అవుతానని చెప్పారు. అనంతరం రూ. 2కోట్ల 70 లక్షలతో చింతకాని మండలం రేపల్లెవాడ నుంచి ఎన్ఎస్పి కెనాల్, రూ. 5 కోట్ల 60లక్షలతో రేపల్లెవాడ నుంచి నేరడ, ఆరు కోట్ల రూపాయలతో పాతర్లపాడు నుండి గోవిందపురం వరకు బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. నిర్దేశిత గడువులోగా ఈ పనులను పూర్తి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విపీ గౌతమ్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, ఎంపీపీ పూర్ణయ్య ,కాంగ్రెస్ నాయకులు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,మండల మహిళా అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, అధికారులు పాల్గొన్నారు

# భక్తులపై ఉగ్రవాదుల దాడి విచారకరం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

జమ్మూ కాశ్మీర్ లో పుణ్యక్షేత్రాలు సందర్శించడానికి వెళ్లిన భక్తులపై ఉగ్రవాదులు దాడి చేయడం విచారకరమని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి తెలిపారు. ఉగ్రవాద దాడిలో మరణించిన భక్తుల ఆత్మ శాంతి కొరకు బుధవారం జిల్లాలోని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రంలో క్యాండీలు వెలిగించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, జమ్ము కాశ్మీర్లో ఆదివారం శివ ఖోరి ఆలయం నుండి మాతా వైష్ణో దేవి ఆలయానికి ఆలయానికి 50 మంది భక్తులతో వెళ్తున్న బస్సు పై ఉగ్రవాదులు అతి దారుణంగా దాడి చేసి, చిన్న పిల్లలు ఉన్నారని సైతం చూడకుండా విచక్షణ రహితంగా కాల్పులు జరపడంతో 9 మంది మృతిచెందగా, కొందరు తీవ్రంగా గాయపడ్డారని, ఇంకా కొంతమంది ఆచూకీ సైతం తెలియరాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కోశాధికారి కే సత్యపాల్ రెడ్డి, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యుడు మధుసూదన్ రెడ్డి, జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యుడు కాసర్ల శ్రీనివాస్, సొసైటీ జీవితకాల సభ్యుడు కాసర్ల రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడపల్లిలో వాహనాల తనిఖీలు...



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలో బుధవారం పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. జిల్లా కమీషనర్ ఆదేశాల మేరకు బోధన్ ఏసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీస్ లు వాహనాల తనిఖీలు నిర్వహించారు. నిజామాబాద్ –బోధన్ ప్రధాన రహదారిపై ఎడపల్లి పోలీస్ స్టేషన్ ఎదట వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ... సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను, హెల్మెట్ ధరించని వ్యక్తుల వాహనాలను, మైనర్ లు నడిపిన వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి నట్టు ఏసీపీ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చందర్ రాథోడ్,బోధన్ రూరల్ సీఐ నరేష్, ఎడపల్లి ఎస్ఐ వంశీ కృష్ణ రెడ్డి, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు

# విష జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్తలు వహించాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

ప్రజలకు విష జ్వరాలు ప్రబలకుండా సంబంధిత సిబ్బంది ప్రజలను అవగాహన కల్పిస్తూ, తగిన జాగ్రత్తలు వహించాలని మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ సూచించారు. బుధవార ఆయన మండలంలోని పలు గ్రామపంచాయతీ లను సందర్శించారు. ముందుగా మండలంలోని ఎమ్మెల్యే కాలనీ గుడిపల్లి, పొన్నారం, సారంగపల్లి, శంకర్ పల్లి తదితర గ్రామాల లోని ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిర్మాణ పనులను సందర్శించి, పనులు తొందరగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం వెంకటాపూర్, పొన్నారం గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులను తనిఖీ చేశారు. అదేవిధంగా పొన్నారం గ్రామపంచాయతీలో ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించి, వైద్య సిబ్బందికి తగు సూచనలు అందజేశారు. అదేవిధంగా అంగన్వాడి పాఠశాలను సందర్శించి, గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు ఆహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తున్న జడ్పిటిసి పర్చగాని

టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని



ప్రాథమిక పాఠశాల చిన్న మండవ లో పాఠశాల విద్యా సంవత్సరం 12/06/2024న ప్రారంభం సందర్భంగా ఉచిత యూనిఫామ్ లు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తున్న జడ్పిటిసి పర్చగాని తిరుపతి కిషోర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కాశీ మాల లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు కర్నాటి కవిత, ఉపాధ్యాయులు ,టైలర్ తంగిరాల దానయ్య , పాఠశాల స్కావెంజర్ పుల్లమ్మ మరియు అంగన్వాడీ కార్యకర్తలు నిర్మల మధ్యాహ్న భోజన నిర్వాహకులు కస్తూరి అంజమ్మ పాల్గొన్నారు.

# బదిలీ అయినా పోలీసులకు సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త – బిక్కనూర్

బదిలీ అయిన పోలీస్ కానిస్టేబుల్ లను పోలీసు సిబ్బంది ఘనంగా సన్మానించారు. బిక్కనూర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించిన కానిస్టేబుల్స్ వెంకట్ రాములు, శ్రీనివాస్ బదిలీ అయ్యారు. ఈ మేరకు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో వారిని ఎస్సై సాయి కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది సన్మానించారు.

# ప్రభుత్వ బడిలో చదివాను కలెక్టర్ అయ్యాను

## అడిషనల్ కలెక్టర్ ప్రియాంక

టైమ్స్ ఆఫ్ వార్త – మోతె



కోదాడ మోతె ప్రభుత్వ బడిలో చదివాను కలెక్టర్ అయ్యాను జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రియాంక అన్నారు బుధ వారం మండల పరిధిలోని నామ వారం గ్రామం లో బడి బాట ముగింపు కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధన పిల్లలను ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేసే దిశగా ఉంటుందని చెప్పారు తల్లి దండ్రులకు పూర్తి గా అవగాహన కల్పించడం లేదని. ప్రవేట్ పాఠశాల లో కేవలం పుస్తకం లో ఉన్న విషయాలను బోధిస్తారని బట్టి చదువులకు స్వస్తి పలకాలని కోరారు ఉపాధ్యాయులు పట్టు దలతో విద్యని బోధించడమే కాదని పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను బోధన పద్ధతులను సమాజం పట్ల బాధ్యత ను గుర్తించే విధంగా ప్రతి ఒక్కరి కి తెలియ చెప్పాలని కోరారు లక్షలు ఖర్చు చేసి చిన్న పిల్లల మెదడు పై భారాలు పెట్టి రోగాల బారిన పడేసి చోద్యం చూస్తున్నరని ఆవేదన వ్యక్తంచేశారు. బడిబాటలో ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పుల్లారావు, ఎంపీటీసీ దైద పున్నమ్మ , మండల స్పెషల్ ఆఫీసర్ సీతారాములు, జిల్లా పంచాయతీ ఆఫీసర్ సురేష్ కుమార్, మండల తాసిల్దార్ సంఘమిత్ర, మండల ఇన్చార్జి ఎంపీడీవో హరి సింగ్ , మండల ఎంఈఓ గోపాల్ రావు ఏపియం వెంకయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బియల్ యన్ చారి ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జనార్ధన్ , ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కంపోస్ట్ షెడ్డు ద్వారా రైతులకు సేంద్రియ ఎరువులు



టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్

కంపోస్ట్ షెడ్డు ద్వారా తడి పొడి చెత్తను సేకరించి సేంద్రీయ ఎరువులను తయారు చేస్తున్నట్లు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. బుధవారం బిక్కనూర్ లోని లక్ష్మీ దేవునిపల్లి గ్రామ శివారులో ఉన్న కంపోస్ట్ షెడ్డును ఆయన పరిశీలించారు. గ్రామంలోని చెత్త ద్వారా తయారు చేస్తున్న సేంద్రియ ఎరువులను రైతులు కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సుమలత, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మిషన్ భగీరథపై గ్రామాల్లో సర్వే

టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్



మిషన్ భగీరథ పై గ్రామాలలో అధికారు లు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం మండల అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ కాచాపూర్ గ్రామంలో సర్వే తీరును పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా పై సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామస్తులందరూ సర్వేకు పూర్తి వివరాలు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# విద్యార్థులకు యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభమైన మొదటి రోజు బుధవారం పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు హాజరై, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేశారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలో సుమారు 11 లక్షల 60 వేల రూపాయలతో చేపట్టిన మరమ్మతు పనులను కమిషనర్ పర్యవేక్షించారు. అదేవిధంగా పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ఫిల్టర్ బెడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ జయకృష్ణారెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జ్యోతి, ఇతర సభ్యులు, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్, మెప్మా టిఎంసి రఘురాం, కాంగ్రెస్ నేత మంద తిరుమల్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు పుష్పల, విజయనిర్మల, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు కే జగదీశ్వర్ గౌడ్, ఎన్నారెడ్డి, సోమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, మెప్మా ఆర్పీలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
13-06-2023



## మేనేజ్మెంట్ ట్రైనీ మైనింగ్ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోండి



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:**
సింగరేణి యాజమాన్యం ఫిబ్రవరి 23న విడుదల చేసిన ఎక్స్ టర్నల్ ఉద్యోగ నోటిఫికేషన్ లో మేనేజ్మెంట్ ట్రైనీ మైనింగ్ ఉద్యోగానికి ప్రస్తుతం బీటెక్ మైనింగ్ చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సింగరేణి జిఎం పర్సనల్ వెల్ఫేర్, ఆర్సి బిఆర్ దీక్షితులు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ మేరకు నోటిఫికేషన్ సవరణ విడుదల చేశామని తెలిపారు. బీటెక్ మైనింగ్ ఫైనల్ ఇయర్ చదువుతున్న అభ్యర్థులు జూన్ 13 నుండి 19 వరకు సింగరేణి వెబ్సైట్ https://scclmines.com నందు మేనేజ్మెంట్ ట్రైనీ మైనింగ్ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. పూర్తి వివరాలకు ఉద్యోగ నోటిఫికేషన్ ను చూడవలసిందిగా సూచించారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కఠిన చట్టాలను తీసుకురావాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:**



బాల కార్మిక వ్యవస్థ కొనసాగడానికి పేదరికం, ప్రభుత్వ విద్యా అరకొర సదుపాయాలు కారణాలని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం కఠిన చట్టాలను తీసుకురావాలని తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు, అడ్వకేట్ రాజలింగు మోతె తెలిపారు. బుధవారం ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పిల్లల జీవితాలను, సామాజిక పరిస్థితులను బాల కార్మిక వ్యవస్థ ప్రభావితం చేస్తుందన్నారు.ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో బాల కార్మికులు ఉన్న దేశం భారతదేశం అని, ప్రతి 11 మంది పిల్లల్లో ఒకరు పనిలో కొనసాగుతున్నారని తెలిపారు. పాఠశాల అందుబాటులో ఉన్న విద్యా వ్యయం భరించకలేకపోవడం, బడుల్లో ఎదురయ్యే వివక్ష, లింగ దుర్విచక్షణ, వేధింపులు వంటి కారణాలతో ఎక్కువ మంది బాలబాలికలు చదువును మధ్యలోనే వదిలేస్తున్నారన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:**
సింగరేణి ఏరియాలోని కేకే ఓసిపి ఓబి కాంట్రాక్ట్ కంపెనీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని, వారి సమస్యలు పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. బుధవారం కేకే ఓసిపి పై కాంట్రాక్టు కార్మికులను కలిసి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఎండి అక్బర్ ఆలీ, కేకే ఓసిపి పిట్ కార్యదర్శి రాజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సులో ప్రయాణించి మహిళలతో ముచ్చటించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ...

**మహిళా సంఘాలతో బస్సులు కొనుగోలు చేయించే ఆలోచన చేస్తున్నాం**

**మహిళల ఉచిత ప్రయాణం బిఆర్ఎస్ నాయకులకు ఇష్టం లేనట్టుంది**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**



కరెంటు మంచిగా వస్తుందా? ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ఎలా ఉంది? ఎన్నిసార్లు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు? అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు బుధవారం సాయంత్రం ఖమ్మం పాత బస్టాండ్ నుంచి మండల ం జగన్నాధపురం వరకు సామాన్యుడిలా ప్రయాణం చేస్తూ స్థానికులను పలు అంశాలపై ఆరా తీశారు. సామాన్యుడిలా టికెట్ కొనుక్కొని పల్లె వెలుగు బస్సులో డిప్యూటీ సీఎం ప్రయాణించడం అందరినీ దృష్టిని ఆకర్షించింది. నాగులవంచ గ్రామానికి చెందిన జానమ్మ, అనంతమ్మలతో డిప్యూటీ సీఎం ముచ్చటించారు. డిప్యూటీ సీఎం ప్రశ్నలకు వారు ఇరువురు స్పందిస్తూ 'బడి, గుడి,, పేరంటాలకు ఉచితంగా బస్సులో వెళ్లడం మూలంగా డబ్బులు మిగులుతున్నాయి, ఆర్థికంగా కొంత వెసులుబాటు కలుగుతోంది' అని వారు సంతోషంగా సమాధానం ఇచ్చారు. ఈ క్రమంలో ఉచితంగా ప్రయాణం చేసే మహిళలకు జారీ చేస్తున్న జీరో టికెట్ల విధానం గురించి కండక్టర్ శైలజను డిప్యూటీ సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికంగా మీడియాతో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పలు అంశాలు వెల్లడించారు. ఫ్రీ బస్సులు వాడుకుంటున్న మహిళలు చాలా సంతోషంగా ఉన్నారు అని భట్టి విక్రమార్క తెలిపారు. మహిళలకు రాష్ట్రంలో ఉచిత ప్రయాణం అమలు చేయడం వల్ల ఆర్టీసీ బలోపేతం అవుతున్నది, కొత్తగా 300 పైగా బస్సులు కొనుగోలు చేశారు. అంతేకాకుండా ఆర్టీసీ విస్తరణకు దోహదపడుతున్నది భట్టి విక్రమార్క అన్నారు. సీతారామ ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం తో ప్రయాణికుల సంఖ్య బస్సుల్లో పెరిగినందున కొత్త బస్సులు కావలసిన అవసరం ఏర్పడుతున్నది డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వివరించారు. స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు రుణాలు ఇప్పించి వారితో బస్సులు కొనుగోలు చేయించి వాటిని ఆర్టీసీలో పెట్టాలన్న ఆలోచన చేస్తున్నామని తెలిపారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలో 92 శాతం ఉన్న బలహీన వర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా మా ప్రభుత్వ పనితీరు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం పాత బస్టాండ్ లో పాతర్లపాడు గ్రామానికి వెళ్లే బస్సును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 హామీల మేరకు అధికారంలోకి వచ్చి అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన గంటలోపే ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని మహిళలకు ప్రారంభించాము అన్నారు . ప్రతినెల రూ.300 కోట్లకు పైగా మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్న డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసీకి చెల్లించడం వల్ల ఆ సంస్థ బలోపేతం అవుతున్నది అన్నారు. కొత్త బస్సుల కొనుగోలు ఆర్టీసీ విస్తరణకు ఉచిత బస్సు పథకం ఎంతగానో దోహదపడుతున్నది గత ప్రభుత్వంలో ఆర్టీసీ ఉంటుందా? మూసివేస్తారా? అమ్మి వేస్తారా? ప్రతినెల జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా ఉండేది కాదు. ఆర్టీసీ అమ్మేస్తారన్న వార్తలు కూడా వచ్చాయి అలాంటి దుస్థితిలో ఉన్న ఆర్టీసీని ఉచిత ఆర్టీసీ పథకం ద్వారా ఇందిరమ్మ రాజ్యం ప్రజా ప్రభుత్వంలో ఆర్థికంగా బలోపేతం చేశాము అని తెలిపారు. ఆర్టీసీ ఉన్న అప్పులపై వడ్డీ రేట్లు తగ్గించడానికి ఆలోచన చేస్తున్నాము బీఆర్ఎస్ నాయకులకు మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయడం ఇష్టం లేనట్టుగా ఉంది అందుకే ఉచిత ఆర్టీసీ బస్సు పథకం నడవదంటూ వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శలు చేశారు. ఈ రూట్లల్లో బస్సుల అవసరం ఉన్నాయా కూడా సర్వే చేయిస్తున్నాము. గత పాలకులు ఏడు లక్షల కోట్ల పైగా అప్పులు చేసి రాష్ట్ర ప్రజలపై భారం మోపారు ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ సంపద సృష్టించి ఆ సంపదను ప్రజలకు పంచడానికి మా ప్రభుత్వం అడుగులు వేస్తున్నది అని తెలిపారు.గత ప్రభుత్వం ఉద్యోగులకు ప్రతి నెల 15 తర్వాతనే వేతనాలు ఇచ్చేది మేము అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే ఉద్యోగులకు ఒకటో తారీఖున వేతనాలు ఇస్తున్నాము. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలో ఐదు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేస్తున్న వాటి ద్వారా కోట్ల మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారు, ఇది బిఆర్ఎస్ నాయకుల కంటికి కనబడటం లేనట్టుంది కళ్ళు లేని కబోదులుగా మాట్లాడటం విడ్డూరంగా ఉన్నది అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, జిల్లా కలెక్టర్ గౌతమ్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు గ్రూప్1 ప్రిలిమ్స్ ప్రాథమిక కీ

గ్రూప్-1 అభ్యర్థులకు శుభవార్త. గ్రూప్ -1 ప్రిలిమ్స్ ప్రాథమిక కీ ని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టిజిపిఎస్సి) గురువారం(జూన్ 13) విడుదల చేయనుంది. ప్రాథమిక కీ తో పాటు అభ్యర్థుల ఓఎంఆర్ షీట్లను గురువారం టిజిపిఎస్సి వెబ్సైట్లో అందుబాటులో ఉంచనున్నది. ఈ ఓఎంఆర్ షీట్లు ఈనెల 13 నుంచి 17 వరకు వెబ్సైట్లో ఉంచనున్నట్లు కమిషన్ పేర్కొంది. గ్రూప్ ప్రిలిమ్స్ ప్రాథమిక కీ పై గురువారం నుంచి ఈ నెల 17 సాయంత్రం 5 గంటల వరకు ఆన్లైన్లో అభ్యంతరాలు స్వీకరించనున్నట్లు కమిషన్ తెలిపింది. అభ్యర్థులు ఆన్లైన్లో ఇంగ్లీష్లో మాత్రమే అభ్యంతరాలు తెలపాలని కమిషన్ చెప్పింది. ప్రాథమిక కీ పై ఈమెయిల్ ద్వారా లేదా వ్యక్తిగతంగా సమర్పించే అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోమని టిజిపిఎస్సి స్పష్టం చేసింది.

## కోలిండియా అధికారులకు శుభవార్త

**పిఆర్పి, డిఏ చెల్లింపులకు ఆదేశాలు జారి**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:**
కోలిండియాలో పనిచేస్తున్న అధికారులకు కోలిండియా యాజమాన్యం శుభవార్తను అందించింది. పిఆర్పి చెల్లింపు కోసం మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. పిఆర్పి చెల్లింపులకు ఉత్తర్వులు వెలుబడిన వెంటనే అధికారులు ఆనందం వ్యక్తం చేశారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పిఆర్పి కోలిండియా అధికారులు చెల్లించబడుతుంది. అదే సమయంలో ఉద్యోగుల డిఏ పెంపునకు సంబంధించి కోలిండియా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు కోలిండియా యాజమాన్యం తన అనుబంధ సంస్థలైన డబ్ల్యూసిఎల్, సిసిఎల్, సిఎంపిడిఐ, బీసీసీఎల్, ఎన్సీఎల్, ఎస్ఈసిఎల్, ఎంసీఎల్ లకు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో 2022- 23 ఆర్థిక సంస్థలకు పనితీరు సంబంధిత జీతం చెల్లింపునకు మార్గం సుగమమైంది. సింగిల్(కోల్ ఇండియా లిమిటెడ్) కార్పొరేట్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ జూన్ 07, 2024 నాటి 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఎంఓయు రేటింగ్ను తెలియజేసింది. ఇది ఇప్పటికే మెయిల్ ద్వారా తెలియజేయబడింది. పిఆర్పీ పద్ధతుల యొక్క వ్యక్తిగత పనితీరు భాగం కింద పిఆర్పీ చెల్లింపును సిఐఎల్ యొక్క సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఎస్టాబ్లిష్మెంట్ విభాగం, దాని అనుబంధ సంస్థలు సిఐఎల్ యొక్క సంబంధిత ఆర్థిక శాఖ, దాని అనుబంధ సంస్థలకు జూన్ 18 నాటికి చెల్లించబడతాయి.అదేవిధంగాసిఐఎల్ యొక్క సంబంధిత ఫైనాన్స్ డిపార్ట్మెంట్ ద్వారా కట్-ఆఫ్ ఫ్యాక్టర్ ఎల్, కట్-ఆఫ్ ఫ్యాక్టర్ 2 100 శాతంగా పరిగణించి, పిఆర్పీ పంపిణీ కోసం రెండు భాగాలకు విడివిడిగా చెల్లించాల్సిన తాత్కాలిక అవసరమైన మొత్తం 65 శాతం, 35 శాతం. జూన్ 20 వరకు ఇవ్వబడుతుంది. గ్రేడ్ల వారీగా కిట్టి ఫ్యాక్టర్ స్కేల్పై చెల్లింపు సిఐఎల్ ఫైనాన్స్ డిపార్ట్మెంట్ ద్వారా సిఐఎల్ యొక్క సంబంధిత ఫైనాన్స్ డిపార్ట్మెంట్, దాని అనుబంధ సంస్థలకు జూన్ 22 నాటికి చేరవేయబడుతుంది. పిఆర్పిని సిఐఎల్, దాని అనుబంధ సంస్థలు జూన్ 26 నాటికి అర్హులైన అధికారులకు పంపిణీ చేస్తాయి. మునుపటి సంవత్సరాలల వల్లే తుది రేటింగ్ అందుబాటులో లేని సందర్భాలలో ఐఆర్ఓ, గ్రేడ్ ఈ8, అంతకంటే ఎక్కువ ఉన్న అధికారులు, మేనేజ్మెంట్ ట్రేనీలు మొదలైన వారి రేటింగ్ లు సిఐఎల్, సబ్సిడరీలు కిట్టి ఫ్యాక్టరీ యొక్క ఉత్పన్నం కోసం పరిగణించబడతాయి. తుది రేటింగ్ ప్రకారం చెల్లింపులు చేయనున్నట్లు సిఐఎల్ పేర్కొంది.

# సాగునీటి ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలి

**మంత్రులు భట్టి,తుమ్మల,పొంగులేటి**

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**




సాగునీటి ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఖమ్మం కలెక్టరేట్ లో సాగు నీటిపారుదల, విద్యా శాఖల ప్రగతిపై రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రపంచంతో పోటీపడే విధంగా ఖమ్మం జిల్లా ను అద్భుతంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం పనిచేయాలన్నారు. ఉద్యోగులు పారదర్శకంగా, జవాబుదారీగా వ్యవహరించాలన్నారు. వ్యవసాయ ఆధారితమైన ఖమ్మం జిల్లాలో వ్యవసాయాన్ని బలోపేతం చేసుకోవడం వల్ల ఆర్థిక వనరులు పెరుగుతాయన్నారు. వ్యవసాయానికి కావాల్సిన సాగు నీరు అందించే ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల ప్రగతి, వాటికి కావాల్సిన నిధులు, పూర్తయ్యే గడువును అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఉన్న మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, ఎన్ఎస్పీ కెనాల్స్, సీతారామ ప్రాజెక్ట్, మధ్య తరహా, చిన్న తరహా పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి క్యాలెండరు తయారు చేసుకుని ఆ ప్రణాళిక ప్రకారంగా ముందుకు వెళ్లాలన్నారు. మొదటగా ఆరు నెలలో పూర్తయ్యే ప్రాజెక్టులు, ఏడాది లోపు పూర్తయ్యే ప్రాజెక్టులు, రెండు సంవత్సరాల్లో పూర్తి చేసుకునే ప్రాజెక్టులకు సంబంధించి క్యాలెండర్ తయారు చేసుకుని నిర్ణిత గడువులోగా పూర్తయ్యేలా లక్ష్యం పెట్టుకొని పని చేయాలన్నారు.జిల్లాలో కొన్నిచోట్ల చిన్న తరహా సాగునీటి ప్రాజెక్టులకు అన్ని అనుమతులు ఉన్నప్పటికీ ఇప్పటికీ పనులు మొదలు కానీ (ఉదాహరణకు పండ్రేగుపల్లి) ప్రాజెక్టుల పనులను సత్వరం ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా నుంచి వృధాగా సముద్రంలోకి నీరు వెళ్లకుండా ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టుకొని సద్వినియోగం చేసుకొని వాడుకునే విధంగా సాగునీటి పారుదల శాఖ అధికారుల పనితీరు ఉండాలన్నారు. ప్రభుత్వం విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఉపముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర బడ్జెట్లో ఎంత అవసరమైతే అంత నిధులు కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్ర చరిత్రలోనే ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభమైన మొదటి రోజున విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ ఇచ్చింది ఈ ప్రభుత్వమేనని ఆయన అన్నారు.అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మాణం చేయడానికి ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో నిధులు కేటాయించామన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ దేశానికి ఒక మోడల్ గా అద్భుతంగా నిర్మాణం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఖమ్మం జిల్లాలో రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం కొరకు రెవెన్యూ అధికారులు వెంటనే భూములను గుర్తించాలన్నారు. ఏడాదిలోగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖల ద్వారా అందిస్తున్న ఓవర్సీస్ స్కాలర్షిప్ సంఖ్యను మరో వందకు పెంచాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. సమీక్ష లో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూసాగునీటి ప్రాజెక్టుల పూర్తికి సమస్యలు అధిగమించాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగుకు వచ్చే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.అగ్రిమెంట్ ప్రకారం పనుల పూర్తికి అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యకు ఎన్ని నిధులైన ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన కు ప్రభుత్వం పట్టుదలతో ఉందన్నారు. సమీక్ష లో రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాలేరుకు సంబంధించి 20 కోట్ల ఖర్చుతో 18 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించవచ్చున్నారు. సీజన్ లో ప్రస్తుతమున్న సాగునీటి ప్రాజెక్టుల మరమ్మత్తులు, చిన్న చిన్న పనులు పూర్తి స్థాయిలో చేసి, వాటి పూర్తి సామర్థ్యం తో చిట్ట చివరి ఆయకట్టుకు నీరందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సంవత్సరం చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధన అభివృద్ధి పరచాలన్నారు. ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలన్నారు. లిప్రభుత్వ పాఠశాలలు కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా అన్ని సౌకర్యాలు కల్పన దిశగా చర్యలు వేగం చేయాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం కల్గించి, నమోదులు పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పురోగతి, విద్యా శాఖలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ లచే పాఠశాలల అభివృద్ధి పనులు, ప్రభుత్వ పాఠశాలల్లో నమోదులు పెరిగేలా చేపడుతున్న చర్యల గురించి వివరించారు.ఈ సమావేశంలో సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యే లు మట్టా రాగమయి, రాందాస్ నాయక్, ఉపముఖ్యమంత్రి ఓఎస్డీ కృష్ణ భాస్కర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, డిఇఓ సోమశేఖరశర్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహారాజుపేటలో బడిబాట కార్యక్రమం

**టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్ పల్లి**



మండల అభివృద్ధి అధికారి వెంకయ్య గౌడ్, మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్ లు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మహారాజ్ పేట్, శ్రీ రేసు సత్తి రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహారాజ్ పేట్ లో బడి -బాట కార్యక్రమాన్ని చేపట్టి, పాఠశాల ఆవరణలో ప్రభుత్వం అందించే ఏక రూప దుస్తులను, ఉచిత పాఠ్య పుస్తకాలను అందిచండం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు యండి.తాహేర్ అలీ, ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు బాల్ రాజ్, పాఠశాల చైర్మన్ పద్మమ్మ, గ్రామ మాజీ సర్పంచ్ దోస్వాడ. నర్సింహా రెడ్డి,మాజీ చైర్మన్ భద్రి. శ్రీకాంత్, పాఠశాల ఉపాధ్యాయులు సరిత, సంగీత,అనసూయ, రాజేందర్ రెడ్డి, అశోక్, సుమతి, కృష్ణ, రియాజ్, గ్రామ మహీళ మండల సభ్యుల సుజాత,సుగుణ, అంగన్వాడి ఉపాధ్యాయురాలు సులోచన విద్యార్థులు ఉన్నారు.




జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

గురువారం,
13-06-2023



## ఘనంగా గొట్టి ముక్కుల వెంకటేశ్వర్ రావు జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు (జీవీఆర్) జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జీవీఆర్ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జీవీఆర్ సేన, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుదర్శన్ మేకల, వలకొండ ప్రభాకర్ రావు, ఎలీషాం, గజ్జెల శివ, హైతబాధ సాయికరణ్, రవికాంత్, సైదులు, అనిల్, నరసింహ, పి సాయిరామ్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు

## వనస్థలిపురంలో ఘనంగా శ్రీ రాఘవేంద్ర హెర్బల్స్ ప్రారంభోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



వనస్థలిపురం డివిజన్ పరిధిలోని పనామా గోడౌన్ నుండి రెడ్ ట్యాంక్ వెళ్లే దారిలో నూతనంగా శ్రీ రాఘవేంద్ర హెర్బల్స్ ను తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్యఅతిథిగా విచ్చేసి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎల్బీనగర్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, స్థానిక రాగుల వెంకటేశ్వర రెడ్డి,శ్రీ రాఘవేంద్ర హెర్బల్స్ నిర్వాహకులు అయ్యప్ప కుమార్ తో కలసి బుధవారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ వనస్థలిపురం పరిసర ప్రాంతాల ప్రజల ఆరోగ్యం కోసం ఆర్గానిక్ ఉత్పత్తులను ప్రజలకు అందించేందుకు అవుట్ లెట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. కస్టమర్లకు నాణ్యత తో కూడిన ఆర్గానిక్ ఉత్పత్తులను అందజేసి వారి మన్ననలు అందుకోవాలని అన్నారు. అనంతరం నిర్వాహకులు అయ్యప్ప కుమార్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని విధంగా ప్రకృతి నుండి వచ్చిన ఆయుర్వేద మందులను ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకువచ్చేందుకు వనస్థలిపురంలో అవుట్ లేట్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో రవితేజ, రాజేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్న ప్రభుత్వం




టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ప్రభుత్వ పాఠశాలలోనే అత్యధిక సంఖ్యలో విద్యార్థులు చదువుకుంటూ ప్రయోజకులు అవ్వాలనే మంచి ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల ప్రతిష్టను పెంచే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా బడిబాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు.ఎల్బీనగర్ నియోజక వర్గ పరిధిలోని వనస్థలిపురం డివిజన్ నందు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో బుధవారం బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు,స్కూల్ యూనిఫామ్ అందజేశారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉత్తమ బోధన అందిస్తున్నారని తెలిపారు. చదువుల విషయంలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు గట్టి పోటీ ఇస్తున్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను ఎదగాలని కోరారు.కార్యక్రమంలో ఏం.ఈ.ఓ.హీర్యా నాయక్, వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వరరెడ్డి,మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గోని శ్రీధర్ గౌడ్, పాఠశాల హెడ్ మాస్టర్ దుర్గలత మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి మ్రోగిన బడిగంటలు

### ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా పాలనలో ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు విద్యా మిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం తోపాటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటుతోపాటు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు కావలసిన వసతులు, నాణ్యమైన విద్యాబోధన, మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యం అందజేస్తామని ఐలయ్య వివరించారు. తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రైవేట్ పాఠశాలలో కాకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు తల్లిదండ్రులకు వారధులుగా ఉండాలని, చదువుతోపాటు సామాజిక విలువలను నేర్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్య ఇస్తుందని వివరించారు. ఆంగ్ల మధ్యంలో విద్యాబోధనతో పాటు అత్యాధునిక డిజిటల్ బోధన తరగతులతో పాటు కంప్యూటర్ విద్యను అందుబాటులోకి తెస్తుందని తెలిపారు. విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరారు. ప్రభుత్వ పాఠశాలలు బుధవారం నుండి పునప్రారంభం కానున్న దృష్ట్యా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా ఆలేరు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన తో పాటు జిల్లా కలెక్టరు హనుమంత్ కే. జండగే ముఖ్య అతిథిలుగా హాజరై పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. బడిబాట కార్యక్రమాలను వివరించే గోడ పత్రికలు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఒకే ఆవరణలో వున్న ప్రభుత్వోన్నత పాఠశాల, బాలికల పాఠశాల, ప్రాథమిక పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్, నోట్ బుక్స్ అందచేశారు. జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే మాట్లాడు తూ..... ఉన్నత పాఠశాలల్లో డిజిటల్ తరగతుల సౌకర్యాలు కల్పించడం జరిగిందని, వాటిని ఉపాధ్యాయులు సమర్థవంతంగా సద్వినియోగం చేసుకొని విద్యాబోధన జరుపాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులతో బోధన జరుగుతున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని కోరారు. బడిబాట కార్యక్రమాల ద్వారా పాఠశాలల్లో కల్పించిన వసతులు, నాణ్యమైన విద్యా బోధన గురించి తల్లిదండ్రులకు వివరిస్తూ తరగతి గదులలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు తరచూ తల్లిదండ్రులతో సమావేశమై విద్యార్థులకు అందిస్తున్న బోధన, విద్యార్థులు కనబరుస్తున్న ప్రతిభను వివరించాలని తెలిపారు.



కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బికూ నాయక్, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ మొరిగాడి మాధవి, ఆలేరు ఎంపిపి గంధమళ్ల అశోక్, యాదగిరిగుట్ట ఎంపిపి వెంకటయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి కే.నారాయణ రెడ్డి, ఎంపిడిఓ, తహశీలుదారు శ్రీనివాసరెడ్డి, ఎంఇఓ జె.కృష్ణ, పాఠశాలల హెడ్ మాస్టర్స్ శ్యామసుందరి, లక్ష్మి, సాగర్ రెడ్డి, సెక్టోరియల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:



జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని వైశ్య భవన్ లో మంచిర్యాల జిల్లా నృత్య కళా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలు బుధవారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ, జిల్లా మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి మిట్ట లక్ష్మణ్ పటేల్, టిపిసిసి సభ్యులు చిలువేరు శంకర్, కౌన్సిలర్ బొలిశెట్టి కిషన్, విశ్వనాథ ఆలయం డైరెక్టర్ వడ్నాల రవీందర్ లు హాజరై, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సాంస్కృతిక పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వంగళ శ్రీధర్ మాస్టర్, డాక్టర్ రంగా జ్యోతి లు వ్యవహరించారు. ఈ పోటీలలో విజేతలుగా శాస్త్రీయ నృత్యం సీనియర్ గ్రూప్ విభాగం లో ప్రథమ బహుమతి వెన్నెల లాస్య గ్రూప్ ఆదిలాబాద్, ద్వితీయ బహుమతి శ్రీనిధి నృత్యాలయం గ్రూప్ నస్పూర్, శాస్త్రీయ నృత్యం జూనియర్ గ్రూప్ విభాగంలో ప్రథమ బహుమతి నటరాజ్ కళ క్షేత్రం జన్నారం, ద్వితీయ బహుమతి శ్రీనిధి నృత్యాలయం నస్పూర్, జానపద జూనియర్ విభాగం లో ప్రథమ బహుమతి బిట్ బిట్ ప్రశాంత్ గ్రూప్ గోదావరిఖని, ద్వితీయ బహుమతి వర్షిణి గ్రూప్ మంచిర్యాల,జానపద సీనియర్ విభాగం లో ప్రథమ బహుమతి అర్జున్ హార్ట్ బీట్ గ్రూప్ మంచిర్యాల, ద్వితీయ బహుమతి సమీక్ష అకాడమీ గ్రూప్ రామకృష్ణాపూర్, సినిమా వెస్ట్రన్ జూనియర్ విభాగం లో ప్రథమ బహుమతి సత్య శ్రీ డాన్స్ అకాడమీ గ్రూప్ మంచిర్యాల , ద్వితీయ బహుమతి నటరాజ్ కళ క్షేత్రం గ్రూప్ జన్నారం, సినిమా వెస్ట్రన్ సీనియర్ విభాగం లో ప్రథమ బహుమతి డిఎస్ కంపెనీ గ్రూప్ ఆసిఫాబాద్, ద్వితీయ బహుమతి బిట్ బిట్ ప్రశాంత్ గ్రూప్ గోదావరిఖని, జానపద జూనియర్ సోలో విభాగం లో ప్రథమ బహుమతి అశ్విత నిర్మల్, ద్వితీయ బహుమతి శ్రీమహిత మంచిర్యాల తదితరులు నిలిచారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా నృత్య కళాశాల అధ్యక్షులు రాకం సంతోష్, గౌరవ అధ్యక్షులు హనుమాండ్ల మధుకర్, సీనియర్ డ్యాన్స్ మాస్టర్లు లక్ష్మణ్, అర్జున్, సది, రమేష్, శ్రీకాంత్ , విజయ్, మనోహర్,గిరి, దినేష్, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ గార్డ్ కార్మికునికి రావలసిన బకాయి వేతనం ఇప్పించిన

### బిఆర్‌టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గంలోని "బాలనగర్ ఇండస్ట్రీ పరిధిలోని సింగ్ సెక్యూరిటీ కాంటాక్ట్" కంపెనీలో సెక్యూరిటీ గార్డ్ గా గత కొన్ని సంవత్సరాల నుంచి పని చేస్తున్నా... నంధ్ లాలా రామ్ సెక్యూరిటీ కార్మికుడు... నంధ్ లాలా రామ్ కొన్ని అనివార్య కారణాలవల్ల డ్యూటీ మానేయడం జరిగింది... సెక్యూరిటీ గార్డ్ లాలా రామ్ కు రావలసిన గత జనవరి నెల వేత్తనం ఇవ్వాల్సి ఉండగా సింగ్ సెక్యూరిటీ కాంటాక్ట్, వేతనం ఇవ్వకుండా దుర్భాషలాడి సెక్యూరిటీ గార్డ్ ను బెదిరించి పంపించేవాడు ఆ సెక్యూరిటీ కార్మికునీకి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి సెక్యూరిటీ మిత్రులు ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ గార్డ్ కి జరిగిన అన్యాయం గురించి చెప్పారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన సింగ్ సెక్యూరిటీ మేనేజ్ మెంట్ దగ్గరికి వెళ్లి సెక్యూరిటీ కార్మికుడికి జనవరి నెల వేతనం రావాల్సి ఉండగా వెంటనే మాట్లాడి, సెక్యూరిటీ గార్డ్ నంధ్ లాలా రామ్ కు రావాల్సిన వేత్తనం ఇప్పించడం జరిగింది... నంధ్ లాలా రామ్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ మంత్రిగా ప్రమాణస్వీకారం..

### ఘనంగా సంబరాలు చేసుకున్న జనసేన నాయకులు వీర మహిళలు...

### ఇది ప్రజల విజయం ప్రజా పాలన షురూ... కొల్లా శంకర్




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఆంధ్రప్రదేశ్ లో నూతన ప్రభుత్వం ప్రమాణ స్వీకారం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ జనసేన పార్టీ ఆఫీసులో జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భముగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఘనంగా సంబరాలు చేసుకున్న జనసేన నాయకులు వీర మహిళలు. ఈ సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గం మీడియా కోఆర్డినేటర్ కొల్లా శంకర్ మాట్లాడుతూ ఇది ప్రజల విజయమని దశాబ్ద కాలంగా పవన్ కళ్యాణ్ జన శ్రేణులు ప్రజల కొరకై పోరాడి ప్రభుత్వాన్ని ప్రశ్నించి 2024 అసెంబ్లీ ఎన్నికలలో జనసేన ,టిడిపి ,బిజెపి కూటమి నాయకత్వంలో జనసేన పార్టీ అధినాయకుడు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో 21 ఎమ్మెల్యేలు ఘనంగా విజయాన్ని సాధించారని ఇక నుండి ఆంధ్రప్రదేశ్ లో ప్రజా పాలన జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ డివిజన్ ప్రెసిడెంట్ కలిగినీడి ప్రసాద్ , పులగం సుబ్బు, బోగాది శేషగిరిరావు, పూషడపు సురేష్, శ్రీనివాస్ గోవింద, ఆవుల రంగబాబు, బండారి వెంకటేష్ , ఘంట నవీన్ , గుణశేఖర్, క్రాంతి కుమార్, వీర, నీరజ్ , మురళి , బాలాజీ , వీర మహిళలు ఎర్ర సత్యా, అడబాల లక్ష్మి , గాలి అనిత తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 994878066



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

గురువారం,
13-06-2023



# విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట

**విద్యార్థులకి పుస్తకాలు, యూనిఫామ్ మంచి నీటి ప్రాంగణాన్ని ప్రారంభించిన నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



సంస్థాన్ నారాయణపురం బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు పండుగ వాతావరణంలో పాఠశాల పునప్రారంభం చేసుకోవడం జరిగినది.ముఖ్యఅతిథిగా పాల్గొన్న నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డివారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలలో సెమీ రెసిడెన్షియల్ విధానాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది అని తెలియజేశారు. రెసిడెన్షియల్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు ఉన్నత స్థాయికి వెళుతున్నారు. ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తూ పాఠశాలలో అనేక మౌలిక సదుపాయాలను కల్పిస్తూ విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడం లక్ష్యంగా మంచి విద్యను బోధించడం జరుగుతుంది. ఉచితంగా అందిస్తున్న విద్యను అభ్యసించి పై స్థాయికి వెళ్ళాలని కోరారు. ప్రతి తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించి వారు కూడా భాగస్వాములు అవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో నారాయణపురం ఎంపీటీసీ బచ్చుగోని గాలయ్య , స్కూల్ హెడ్మాస్టర్ సుమిత్ర, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏపూరి సతీష్ ,జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ ,గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి ,ఉప్పల.నాగరాజు,దూసరి వెంకటేశం,కొండ నవీన్,విడెం సాయి కిషోర్,సింగం కృష్ణ, గజం శ్రవణ్,కర్నాటి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# బాలకార్మిక నిర్మూలనకు అందరూ నడుం బిగించాలి

**క్రాంతిజ్యోతి వెల్ఫేర్ సొసైటీ హెూం ఫర్ గర్ల్ చైల్డ్ చైర్ పర్సన్ డాక్టర్ రజిని రుద్రమ**

టైమ్స్ఆఫ్ వార్త-పరకాల:



బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని క్రాంతిజ్యోతి వెల్ఫేర్ సొసైటీ హెూం ఫర్ గర్ల్ చైల్డ్ చైర్ పర్సన్ డాక్టర్ రజిని రుద్రమ పిలుపునిచ్చారు. బుధవారం బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పరకాల పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ రజిని రుద్రమ మాట్లాడుతూ... బడిలో ఉండాల్సిన పిల్లలు, ఆటపాటలతో గడపాల్సిన పిల్లలందరికీ విద్య, ఆరోగ్యం పొందే హక్కు ఉందన్నారు. తల్లిదండ్రులు చనిపోవడంతో పిల్లలు అనాథలు కావడం, కుటుంబం పేదరికం, నిరక్షరాస్యత తదితర కారణాలవల్ల బాల కార్మికులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతోమంది పిల్లలు హెూటల్లో, రైల్వే స్టేషన్లో, వీధుల్లో బాల కార్మికులుగా కనిపిస్తున్నారని, భిక్షాటన చేస్తున్నారని, అంతేకాక మరికొంతమంది చెడు వ్యసనాలకు బానిసలై, దొంగతనాలు, హత్యలకు పాల్పడుతున్నారని విచారం వ్యక్తం చేశారు. బాల కార్మికుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బడికి వెళ్లాల్సిన బాల్యం బందీగా మారుతుంది. చితికిపోయిన బతుకులు, మెతుకుల కోసం జీవిత పోరాటం చేస్తున్నారని, ఇటుకలు మోస్తూ, బిక్షం ఎత్తుకుంటూ కలుపు తీస్తూ, పెయింటింగ్ వేస్తూ, పశువులను కాస్తూ, బతుకును వెల్లదీస్తున్నారని గుర్తు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.

# ఆశా వర్కర్లు గర్భిణీ స్త్రీల నమోదు విషయంలో జాగ్రత్త వహించాలి!

**డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ అంబరీషా**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



ఆశ వర్కర్లు గర్భిణీ స్త్రీల తేదీలు తప్పుగా నమోదు చేయకూడదని జాగ్రత్త వహించాలని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ అంబరీషా అన్నారు. మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలం మన్నెగూడెం గ్రామంలో పర్శబోయిన మమతకు ఆశా వర్కర్ బి.సంధ్య, ఏఎన్ఎం లు గర్భిణీ తేదీ నమోదు తప్పుగా చేశారని సంబంధిత అధికారులకు దరఖాస్తు చేయగా బుధవారం డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ అంబరీషా విచారణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్శబోయిన మమత నాలుగు నెలల గర్భిణిగా ఉండగా రెండు నెలలు అని ఆశ వర్కర్ బి.సంధ్య మరియు ఏఎన్ఎం ఆన్లైన్ లో తప్పుగా నమోదు చేశారని అన్నారు. ఇలాంటి తప్పుడు నమోదు ఇకపై జరగకూడదని అలా జరిగితే చర్యలు తీసుకుంటామని అన్నారు. బాధితురాలు సంధ్య కి డెలివరీ ఖర్చుల డబ్బులు శాఖపరమైన నిధులు విడుదల కాగానే వారి అకౌంట్లో జమవుతాయని తెలిపారు. ఇకపై గ్రామస్తులు ఎలాంటి బేదాభిప్రాయాలు లేకుండా ఆశా వర్కర్లు ఏఎన్ఎం ల సేవలను వినియోగించుకోవాలని కోరారు. బాధితురాలు పర్శబోయిన మమత మాట్లాడుతూ.. నాకు నాలుగు నెలల ప్రెగ్నెంట్ ఉండగా రెండు నెలలు అని ఆశ వర్కర్ బి.సంధ్య మరియు ఏఎన్ఎం ఆన్లైన్ చేసి,నా యొక్క కులం తప్పుగా,మరియు ఎల్ఎంపి నెంబర్ తప్పుగా నమోదు చేసినందుకు వారి పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి, డి ఎం హెచ్ ఓ కి పిర్యాదు చేయగా పై అధికారులు గ్రామానికి వచ్చి విచారణ చేసి తప్పుగా ఆన్లైన్ చేసిన విషయంలో ఏఎన్ఎం పై చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కృష్ణార్జునరావ్, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, హెల్త్ సూపర్వైజర్ రాధా,ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉగ్గంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ అంబరీషా

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు పరిధిలోని జయ్యారం, మన్నెగూడెం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ అంబరీషా సందర్శించి రికార్డులను పరిశీలించార. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల నమోదు 12 వారాల్లో చేయాలని, అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికి టీకాలు ఇప్పించాలని అన్నారు. వ్యాధి నిరోధక టీకాలు 100% అయ్యేటట్టు చూడాలని, సాధారణ ప్రసవలు ప్రోత్సహించాలని సూచించారు. గర్భిణీ స్త్రీల రక్తహీనత ఉన్నదో లేదో ప్రతిసారి చెకప్ వచ్చినప్పుడల్లా పరీక్షించి, రక్తహీనత ఉన్నట్టయితే ఐరన్ ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ ఇవ్వాలని, మొదటి రెండు చెకప్ లు వైద్యాధికారిచే, మూడు నాలుగు చెకప్ లు జిల్లాలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో స్త్రీ వైద్య నిపుణుల చే పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఆశాలందరూ ప్రజలకు అవగాహన కల్పించాలని, ముఖ్యంగా వర్షాకాలంలో కీటక జనత వ్యాధులైన మలేరియా, డెంగు, ఫైలేరియా చికెన్ గునియా, వ్యాధులను అరికట్టేందుకు ఫ్రైడే డే నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కృష్ణార్జునరావ్, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, హెల్త్ సూపర్వైజర్ రాధా,ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలల భవిష్యత్తే.. రాష్ట్ర భవిష్యత్తు

(మొదటి పేజీ తరువాయి)..



ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని విద్యార్థులకు యూనిఫామ్‌లు, నోటు బుక్కులు, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎన్ఎస్ కెనాల్ కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మంత్రి తమ్మల నాగేశ్వరరావుతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. విద్యాభివృద్ధికి బడ్జెట్‌లో ఎన్ని నిధులైనా కేటాయిస్తామని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని, బాలల బంగారు భవిష్యత్తుపై రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని అన్నారు. ప్రతి విద్యార్థికి కావాల్సిన తరగతి గది, తాగునీరు, టాయిలెట్ రన్నింగ్ వాటర్‌తో సదుపాయాల కల్పన చేస్తున్నట్టు తెలిపారు. పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్ సరైన సమయంలో అందిస్తే, మంచి ఫలితం ఉంటుందన్న దృష్టితో పాఠశాలలు తెరిచిన రోజునే అందేలా కార్యాచరణ రూపొందించినట్టు తెలిపారు. అనంతరం మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. విద్యపై ఎంత ఖర్చైన ప్రభుత్వం వెనకాడదని, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. కొణిజర్ల హైస్కూల్‌లో విద్యార్థులకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చేతుల మీదుగా పుస్తకాలు పంపిణీ చేశారు. జిల్లాలోని అన్ని మండలాల్లో విద్యార్థులకు యూనిఫామ్, పుస్తకాలు పంపిణీ చేశారు. పాఠశాలల ఆవరణం శుభ్రం చేయించారు. ఖమ్మం రూరల్ మండలం పెద్ద తండా పంచాయతీ పరిధిలోని జలగం నగర్ ప్రాథమిక పాఠశాలలో వర్షం నీరు నిలువకుండా మట్టి పోయించారు. ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లు, వంటశాల నిర్మాణం, గేట్ల ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయి. హైదరాబాద్ అబిడ్స్‌లోని అలియా మోడల్ హైస్కూల్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో ఉన్న వాటర్ ట్యాంక్‌ను మంత్రి ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ.. కోడ్‌కి ముందే ప్రభుత్వం తెలంగాణలో 26,872 పాఠశాలల్లో రూ. 1100 కోట్లతో అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో మౌలిక వసతులు, తాగునీరు, టేబుల్స్, మరమ్మతులు, కలర్స్ పనులు చేపట్టినట్టు తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థుల తల్లిదండ్రులకు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ ఔట్స్ లేకుండా బట్టలు, మధ్యాహ్న భోజనం, సౌకర్యాలు కల్పిస్తున్నామని, మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేస్తామని తెలిపారు.

# స్కూల్ యూనిఫామ్ పంపిణీ చేసిన జడ్పిటిసి మార్గం బిక్షపతి



టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో బుధవారం వర్ధన్నపేట జడ్పిటిసి మార్గం బిక్షపతి, ఎంపీటీసీ దుగ్యాల జ్యోతి మాధవరావు, ఉపాధ్యాయులు, అభివృద్ధి కమిటీతో ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ డ్రెస్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జూన్ 12న స్కూల్ ఓపెనింగ్ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ డ్రెస్ లను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవం కలిగిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో విద్యాబోధ అందించడం జరుగుతుందని అందుకు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలకే పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోపాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అనే నేను..

(మొదటి పేజీ తరువాయి)..



**ఏపీ కీర్తిని ఉన్నత శిఖరాలకు చేరుస్తుంది: ప్రధాని మోడీ**

టీడీపీ,జనసేన, బీజేపీ కూటమి ఏపీ కీర్తిని ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఏపీలో నూతన ప్రభుత్వ ఏర్పాటుపై ప్రధాని ' ఎక్స్'లో పోస్టు పెట్టారు. 'ఏపీ నూతన మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యా..సీఎంతోపాటు ప్రమాణం చేసిన మంత్రులందరికీ అభినందనలు.రాష్ట్ర యువత ఆకాంక్షలు నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది' అని మోడీ ట్వీట్ చేశారు. ఇదిలావుండగా కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా సైతం 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. సీఎం ప్రమాణం చేసిన చంద్రబాబుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు శుభాకాంక్షలు అంటూ ట్వీట్ చేశారు. దీంతో ఏపీకి కాబోయే ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అని చెప్పకనేచెప్పినట్టయింది.

# రుణమాఫీపై కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)..



కుటుంబ సభ్యుల్లో ఒకరికి మాత్రమే వర్తిస్తుందని కొర్రీ పెట్టి లబ్ధిదారుల సంఖ్యను కుదించింది. దీంతో 36.68 లక్షల మంది రైతులకు రూ.20,141 కోట్లు మాఫీ చేయాలని బ్యాంకర్లు లెక్కలు తేల్చారు. అయిదేండ్ల పాటు వంతుల వారీగా రుణమాఫీ నిధులు విడుదల చేసిన అప్పటి ప్రభుత్వం చివరివరకు 23 లక్షల మంది రైతులకే రుణ మాఫీ చేసింది. రూ. లక్ష కంటె అధికంగా ఉన్న 14 లక్షల మంది రైతులకు ఈ మాఫీ వర్తించలేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల రైతులు ఐదేండ్ల పాటు అవస్థలు పడ్డారు. సర్కార్ మాఫీ చేస్తుందనే భరోసాతో చాలా మంది రైతులు రుణాలను రీ షెడ్యూల్ చేసుకోలేదు. ఫలితంగా వడ్డీకి వడ్డీ తోడై రుణ మొత్తాలు భారీగా పెరిగాయి. ప్రభుత్వం విడతల వారీగా చేసిన రుణ మాఫీ వడ్డీలకే సరిపోయింది. దాంతో చాలా మంది రైతులను బ్యాంకులు డిఫాల్టర్లుగా ప్రకటించాయి. అటు బ్యాంకుల్లో, ఇటు ప్రయివేటులో అప్పు పుట్టక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో గతంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. గతంలో జరిగిన తప్పులకు ఆస్కారం లేకుండా ఏక కాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేయాలనే ఉద్దేశంతో సర్కార్ మెందుకెళుతున్నట్టు ఉన్నతాధికారులు చెబుతున్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066